# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023
MAHABUBABAD
పేజీలు : 12
PAGES




బతుకమ్మ వద్ద కోలాటం ఆడుతున్న మంత్రి సత్యవతి, ఎంపీ కవిత

## ఎంపీ కార్యాలయం వద్ద బతుకమ్మ సంబురాలు

మహిళలతో కలిసి ఆడి పాడిన మంత్రి సత్యవతి, ఎంపీ కవిత, జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు

8




# ప్రచార హోరు.. గులాబీ జోరు

సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ఓట్ల అభ్యర్థన



మహబూబాబాద్ మండలం లక్ష్మీపురం తండాలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్(ఫైల్)

## నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

- పదేండ్ల అభివృద్ధిని ఆశీర్వదిస్తున్న ప్రజలు..
- గులాబీ మ్యానిఫెస్టోకు విశేష ఆదరణ
- కేసముద్రం, ఇనుగుర్తిలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆత్మీయ సమ్మేళనం
- నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లిలో రెడ్యానాయక్..



నర్సింహులపేటలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్(ఫైల్)

ప్రచార పోరులో కారు దూసుకుపోతున్నది. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. ఇప్పటికే బీఫాం తీసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్, డోర్నకల్ అభ్యర్థి రెడ్యానాయక్‌లు ప్రజల మధ్యే ఉంటున్నారు. పదేండ్ల అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తు న్నారు. చిన్నాపెద్దలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు. సంక్షేమ పథకాలే ప్రచార అస్త్రాలుగా ముందుకు సాగుతున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తుండగా, వారి నుంచి విశేష స్పందన వస్తున్నది. బుధవారం కేసముద్రం, ఇనుగుర్తిలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా, నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లిలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొన్నారు.

- మహబూబాబాద్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)



8లో

# చాటింపు గొప్పగ.. సభ చప్పగ..

- ములుగు సభలో పసలేకుండా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రసంగం
- హిందీలో ఒకటి.. తెలుగులో మరోటి చెప్పడంతో అర్థం కాక సభికుల అయోమయం
- రాహుల్ గాంధీ మాట్లాతుండగానే వెళ్లిపోయిన జనం
- మాజీ ప్రధాని పీవీ పేరును ప్రస్తావించని ప్రియాంక
- ఆమె మాట్లాడుతుండగానే వెళ్లిపోయిన భూపాలపల్లి అభ్యర్థి

6లో

రాహుల్ ప్రసంగిస్తుండగా ఖాళీ అయిన కుర్చీలు





ఇనుగుర్తిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

# ప్రతి గడపకూ సంక్షేమం

## సీఎం కేసీఆర్ పాలనలోనే సాధ్యమైంది

- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- ఇనుగుర్తిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

8

# 55 ఏళ్లలో కాంగ్రెస్ చేసింది శూన్యం

- పాలేరు కంటే ఎక్కువ సేవ చేస్తున్నా
- మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- హ్యాట్రిక్‌ను అడ్డుకోవడం ఎవరి తరం కాదు
- డోర్నకల్ ప్రజల ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలుస్తా
- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

8లో



బీఆర్ఎస్ బీ ఫారం తీసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను సన్మానిస్తున్న మహిళలు